

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,24 ఏప్రిల్ 2025

8 పేజీలు


## ఫైనల్ వార్నింగ్ అనుకోండి ..

# సాయంత్రానికే యాక్షన్ ఉంటుంది





**- మారుమూల ప్రాంతానికి ఎవరు రారు అనుకోవద్దు**
**- గిరిజనులు దేశ సంపద - ఆదాయం సమకూర్చాలి**
**: మంత్రి 'నాదెండ్ల '**

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఫైనల్‌వార్నింగ్ అనుకోండి అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేయకపోతే సాయంత్రానికే యాక్షన్ తీసుకుంటానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లాఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పులిరామన్నగూడెంలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామానికి ఎవరు రారనుకొని నిర్లక్ష్యంగా పనిచేస్తే సహించనని అన్నారు. ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయి. అవి లేవు ఇవిలేవుఅని ప్రజలు మాట్లాడుకున్నట్లు మీరు మాట్లాడవద్దు. మీరు వాళ్ల మీద కక్షలు పెంచుకోవద్దు. దూర ప్రాంతం నుండి వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వండి. 11:30కెఓపి పూర్తి అయిపోవాలి రిజిస్టర్ సక్రమంగా ఉండాలి. మీరు మీ సిబ్బంది ఉదయం తొమ్మిది గంటలకి ఎమ్మెల్యేతో కాల్ కాన్ఫరెన్స్ పెట్టుకోండి. రెండోసారి పర్యటనకు వచ్చినప్పుడు ఫిర్యాదులు వస్తే

- తరువాయి 2లో..

## పహల్గాంలో పర్యాటకులపై

# ఉగ్రదాడి కలచివేసింది

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం, వారిలో ఇద్దరు తెలుగు వారు ఉండటం తనను కలిచివేసిందని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ బుధ వారం ఒకప్రకటనలో తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా ఎంపీ అభివర్ణిం చారు. కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్లకేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదని ఎంపీ తెలిపారు. పహల్గాం ఘటనను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని ఎంపీ పేర్కొన్నారు. పహల్గాంఘటన దురదృష్టకరమని,మృతుల కుటుంబా లకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉగ్రమూకల దాడిలో చనిపోయిన వారిపవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.




## ఉగ్రదాడిని ఖండిస్తూ

# జనసేన కన్నీటి నివాళి

**- కొవ్వొత్తులతో నిరసన**
**- ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికి పంద చర్య అని, జమ్మూ కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపాన్ని తెలియజేస్తూ మూడు రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరశన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పెహల్గామ్ ఘటన దురదృష్టకరం అన్నారు. దాడిలో మరణించిన వాళ్ళల్లో ముగ్గురు తెలుగు వాళ్ళు ఉండటం బాధాకరమని, ఉగ్రవాదమూకలు టూరిస్టులపై ఒక్కసారిగా కాల్పులు జరిపి చంపడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,44వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్,జిల్లా కార్యదర్శి కస్తూరి

- తరువాయి 2లో..

# పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

**- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి పార్థసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖమంత్రి కొలుసు పార్థసారధి తీవ్రంగా ఖండించారు.

దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం,శాంతి,కాశ్మీర్‌ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు.

బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకో వాలని ప్రార్థిస్తు న్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్న వారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాల న్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీ భావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## హస్తకళల శిక్షణ,తయారీ కేంద్రాన్ని

# ప్రారంభించిన మంత్రి 'నాదెండ్ల'

**- దివ్యాంగుడైన ట్రైనర్‌తో నేలపై కూర్చొని వివరాలు తెలుసుకున్న 'మనోహర్'**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** బుట్టాయిగూడెం పులిరాముడిగూడెంలో గిరిజన వెదురు హస్తకళల శిక్షణ,తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం శిక్షణా కేంద్రం ట్రైనర్ దివ్యాంగుడైన మారయ్యని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తాను కూడాకింద కూర్చొనిశిక్షణకేంద్రంలో శిక్షణా కార్యక్ర మం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ శిక్షణా కేంద్రంలో వెదురు హస్తకళలలో కళాకృతులు తయారీ శిక్షణను మూడు నెలలపాటు అందిస్తామని,శిక్షణా కాలంలో ఐటిడిఏ సహకారంతో శిక్షణాపరికరాలు అందజేస్తామన్నారు. సంవత్సరంలో 4 బ్యాచ్‌లకు శిక్షణ అందిస్తామని, ఒకొక్క బ్యాచ్‌లో 200 మంది వరకు గిరిజన యువత శిక్షణపొందుతారన్నారు. శిక్షణ అనంతరం వెదురు హస్తకళల తయారీ యూనిట్‌ను ఏర్పాటుచేసేందుకు శిక్షణ పొందిన యువతకు బ్యాంకుల ద్వారా 2నుండి3 లక్షల రూపాయల వరకు రుణసహాయం అందిస్తాయన్నారు. వెదురు హస్తకళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిందిగా మారయ్య మంత్రిని కోరగా వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. .

# టీమ్ వర్క్‌తో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపాలి

- త్రాగునీటి ఎద్దడి నివారణకు అత్యధిక ప్రాధాన్యత
- ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు
- పిజిఆర్ఎస్‌లో అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత : మంత్రి మనోహర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షేమం ఆకాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు సాధించడానికి అధికారులంతా టీమ్ వర్క్ తో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ల్యాండ్ అసైన్మెంట్ ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా అధికారులు,తహాశీల్దార్లు, యంపిడివోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిసి పనిచేయడం ద్వారా సమస్యలకు మరింత సమగ్రమైన పరిష్కారాలను కనుగొనవచ్చన్నారు. టీమ్‌వర్క్ ద్వారా పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాను ఐదో స్థానం నుంచి మూడవ స్థానానికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం అమలుచేసే అన్ని సంక్షేమ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో చివరిస్థాయి వరకు అర్హులైన లబ్దిదారులకు అందించడంలో శ్రమించాలన్నారు. త్వరలో 9,407 కోట్ల రూపాయలతో తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వర్తింప చేస్తామన్నారు. జూన్ 12న పాఠశాలలు తెరచిన వెంటనే రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్‌లో మధ్యాహ్నం భోజనం పథకం అమలుకు నాణ్యమైన బియ్యం సరఫరాచేసే కొత్త విధంగా ప్రభుత్వం అమలు చేయబోతుందన్నారు. త్రాగునీటి విషయంలో అత్యధిగా ప్రాధాన్యతనిచ్చి నీటి ఎద్దటి నివారణను ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ వారి దగ్గర అందుబాటులో నిధులు ఉంచడమైందన్నారు. మరి ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్ ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులకు ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖలు అన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. అంత్యోధయ అన్నయోజన కింద ప్రతి కుటుంబానికి 35 కిలోలు బియ్యం ఉచితంగా అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ విధంగా ఏలూరు జిల్లాలో 8 వేల మందికి అందిస్తున్నామన్నారు. జిల్లా అభివృద్దే ధ్యేయంగా ప్రతినెలా రెండు మూడు రోజులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్లు, యంపిడివోలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రభంజనం





- ప్రథమ, తృతీయ స్థానాలలో
పి.వెంకటాపురం డా.అంబేద్కర్ గురుకుల పాఠశాల
- ప్రథమ స్థానంలో శీలి ప్రైజి (572),
తృతీయ స్థానంలో శీలి సుచిత్ర ( 567)

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం పి.వెంకటాపురం గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.సుశీల మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో పి.వెంకటాపురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు శీలి ప్రైజి 572 మార్కులతో మొదటి స్థానంలోనూ అలాగే శీలి సుచిత్ర 567 మార్కులతో తృతీయ స్థానంలోనూ ఉన్నారని, మా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత తీసుకొచ్చినందుకు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అలాగే తమ తోటి ఉపాధ్యాయ సిబ్బందికి సహచర సిబ్బందికి పాఠశాల ఇతర సిబ్బందికి తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాలకు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, అలాగే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, గతంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పాఠశాలను పర్యటించి మెరుగైన సదుపాయాలు కల్పించారని, అందుకు ఆయనకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకల దుశ్చర్య అమానవీయం:మంత్రి కందుల దుర్గేష్

- ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి, మధుసూదన్‌లకు నివాళి అర్పించిన మంత్రి దుర్గేష్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విశాఖకు చెందిన జె.ఎస్. చంద్రమౌళి, కావలికి చెందిన మధుసూదన్ కుటుంబాలకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఇది హృదయ విదారకమైన, హేయమైన, అమానుషమైన చర్యగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# విజ్ఞానాన్ని పంచడంలో పుస్తకాలు ప్రధమ భూమిక



భీమవరం,మేజర్ న్యూస్ : స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మానవత సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గున్నేశ్వరరావులు కాంపిటేటివ్ ఎగ్జామ్‌లకు ప్రిపేర్ అయ్యే వారికి చదువుకునేందుకు ఉపయోగపడే, డిఎస్ సి,ఆర్ఆర్‌బి, గ్రూప్స్ సంబంధించిన మొదలగు పుస్తకములను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ పుస్తకములను జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించి భీమవరం వీరమ్మ పార్కు వద్ద ఉన్న శాఖ గ్రంధాలయం లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావుకు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని పంచే పుస్తకాలను అందజేయడం ద్వారా సమాజాన్ని తోడ్పటునందించాలన్నారు. ఈ సందర్భంగా పుస్తకాల దాతలు మానవతా సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార్ వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గుణేశ్వరరావులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావు, సంఘసేవకులు అల్లు శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ వార్నింగ్ అనుకోండి ..
## సాయంత్రానికే యాక్షన్ ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

సహించేది లేదని మంత్రి మనోహర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. వైద్య సిబ్బంది పనితీరు బాగోలేదంటూ అసహనం వ్యక్తం చేశారు.

మండలంలోని పులి రామన్నగూడెం గ్రామంలోఏర్పాటుచేసినహస్తకళల ప్రదర్శనను బుధవారం ఆయనపరిశీలించారు. ఇళ్లనిర్మాణం చేపట్టుకుం టున్న లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలు సమస్యలతో మంత్రి ముందు ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తాను ప్రధానంగా విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈప్రాంతంలోపరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. తద్వారా ఆదాయం సంపాదించుకోవడంతో పాటుకుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని వివరించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు యువకుడని కష్టపడి పని చేసే గుణం ఉందని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. ఈనియోజకవర్గానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ. 27 కోట్లు మంజూరు చేశారని తెలియజేశారు. ఈ గ్రామంలో హస్త కళల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్న ప్రజలకు మరో రూ. 5 లక్షల మంజూరు చేసే విధంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. జూన్ 15వ తేదీ లోపు ఏజెన్సీ ప్రాంతానికి మరోసారి వస్తానని అనుకున్న అభివృద్ధి పనులు ఎంతవరకు చేశారో లేదో ఐటీడీఏ పీవో మాట నిలబెట్టుకుంటారో లేదో చూస్తాను అన్నారు. గ్రామానికి చెందిన మహిళ తాను ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నానని మంత్రి దృష్టికి నీకు త్వరలోనే ఇల్లు నిర్మాణం పూర్తి చేస్తానని మీ ఇంటికి వచ్చి టీ తాగుతానని ఆమెకు బదిలిచ్చారు. గ్రామానికి ఒకటవ తేదీ నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తమ సాంప్రదాయ భాషలో మాట్లాడతానని మంత్రిని కోరగా ఆయన సరేఅనడంతో బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తాను ఎంతగానో కృషి చేస్తున్నానని తెలియజేశారు. మంత్రి మనోహర్ ఈ ప్రాంతానికి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి కోట మీ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,నాయకులు గడ్డ మణుకు రవి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మండల అధ్యక్షులు మెట్ల బుచ్చిరాజు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ జనసేన కన్నీటి నివాళి

మొదటిపేజీ తరువాయి

సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ, ప్రధాన కార్యదర్శులు సరిదిరాజేష్,కాపూరి వాణిశ్రీ,పల్లి విజయ్,వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్త లు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు నిరసిస్తూ
## వైఎస్ఆర్సిపి నిరసన ర్యాలీ

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మంగళవారం కాశ్మీర్లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంపై 28 మంది మరణించిన సంగతి విదితమే అయితే దీనిపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం సాయంత్రం కోనసీమ ముఖద్వారం అయినా రావులపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి మృతులకు ఆత్మశాంతి కలగాలని ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించాలని నిరసన ర్యాలీ చేశారు.

కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్రాజు, కర్రి నాగిరెడ్డి, కప్పల శ్రీధర్, కర్రి అశోక్ రెడ్డి, తమ్మన శ్రీనివాస్, దొమ్మేటి అర్జున్ రావు, మార్గన గంగాధర్, సాకా ప్రసన్న కుమార్, నెల్లి లక్ష్మీపతి, నాగ మోహన్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, సభ్యత మోహన్ రావు, కోనాల రాజు, బొక్కా ప్రసాద్, గంధం అన్నవరం పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో మానస ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రతిభ




– మండలంలో పలు పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

**భీమడోలు,మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఘన విజయాలను సాధించింది. పాఠశాల నుంచి 139 మంది హాజరుకాగా వీరిలో 138 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 38 మంది 550 కి పైగా, 84 మంది 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థి రామిశెట్టి నాగ మణికంఠ 592, జలగం రేవంత్ 590 మార్కులు సాధించి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ద్వితీయులు ,తృతీయులుగా నిలిచారు. మండలంలో గల ఏడు ప్రభుత్వ పాఠశాలల నుంచి 584 మంది హాజరు కాగా వీరిలో 368 మంది ఉత్తీనులయ్యారు. 63శాతం ఉత్తినసాధించారు.వీటిలో 84శాతం ఉత్తీర్ణ తతో పొలసానిపల్లి గురుకులం (బాలికల) పాఠశాల ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, 47శాతం ఉత్తీర్ణతతో గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చివరి స్థానాన్ని దక్కించుకుంది. ఇక వీరిలో మార్కుల పరంగా చూస్తే పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి తనుశ్రీ 575 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో పరంగా ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, 565 మార్కులు సాధించిన హై స్కూల్ విద్యార్థిని పి స్నేహ గీతిక, పొలసానిపల్లి గురుకులం విద్యార్థిని వి వెన్నెల సంయుక్తంగా ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు.. అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర కుమార్ అభినందించారు.

# పుస్తక పఠనంతో మానసిక వికాసం

– పంగిడిగూడెం స్కూల్లో ప్రపంచ పుస్తక దినోత్సవం



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్లో బుధవారం ఉదయం ప్రపంచ పుస్తకదినోత్సవం ఘనంగా జరిగింది. హెచ్ఎం పి.సురేష్ ప్రార్ధన సమావేశంలో విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడు తూ పుస్తక పఠనంతో మానసిక వికాసం పెరుగుతుందని ప్రతీ విద్యార్థి గ్రంధాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. తెలుగు పండిట్ డా పెద్దిరాజు పుస్తక పఠనంతో ప్రపంచాన్ని జయించవచ్చని, పుస్తక పఠనం –మస్తిష్క వికాసానికి దోహదపడుతుందని అన్నారు. తెలుగు పండిట్ రమేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు స్పందించిన మున్సిపాలిటీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పట్టణం లో రోజురోజుకి ఆక్రమణలు పెరిగి పోవడం ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడంతో ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించి ఆక్రమ ణలను టౌన్ ప్లానింగ్ అధికారులు క్రమబద్ధీకరించారు, దీంతో పలు వురు వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, అలాగే ప్రధాన కూడలిలో విపరీతంగా ఫ్లెక్సీలు రాజకీయ నాయకులు, వ్యాపార ప్రకటనలు నిమిత్తం అనేక చోట్ల అంతరాయం గా ఉండటం పలువురు విజ్ఞప్తి వల్ల వీటిని తొలగించే ప్రక్రియ చేపట్టడంపై పట్టణ ప్రజలు కమిషనర్ కు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలే కీలకం

– ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** మనిషి ఆరోగ్యం,మానసిక ఉల్లాసానికి క్రీడలే కీలకమని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.బుధవారం మండలంలోని ఎన్టీఆర్ మైదానంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించి మెగా ఓపెన్ క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఆయన బ్యాటింగ్ చేయగా యస్ఐ రామారావు బౌలింగ్ చేశారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు.యువత బెట్టింగ్ ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.బెట్టింగ్ యాప్ లతో కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు.క్రీడలతో పోటీతత్వం,సృజనాత్మకత అవలంభిం చు కోవచ్చని పేర్కొన్నారు.

టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి కలిగి మేనేజ్ మెంట్‌కు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కట్టం రాంబాబు, ఉపాధ్యక్షులు కురిమెల్ల సుధాకర్,జాగర్లమూడి శ్రీకాంత్, కొమ్మన వేంకటేశ్వర రావు,పసుపులేటి లక్ష్మయ్య, ముత్యాలరావు,తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో భాష్యం ప్రభంజనం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన పర్వతం మనోజ్ (హాల్ టికెట్ నెంబర్ 2510105155) 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి ఘన విజయం సాధించాడని, పరీక్షకు హాజరైన మొత్తం 68 విద్యార్థులలో 43 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధిం చారని,67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,తెలుగు, గణితం, జనరల్ సైన్స్,సాంఘిక శాస్త్రంలలో 100కి100 మార్కులను, ఆంగ్లం మరియు హిందీ సబ్జెక్టులలో 100కి 99 మార్కులు తమ విద్యార్థులు సాధించి, విజయాల ఒడిలో భాష్యం బడిని నిలిపారని తెలిపారు. అనంతరం భాష్యం విద్యాసంస్థల వెస్ట్ జోన్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి అభినందన సభలో పాల్గొని పుష్పగుచ్చాలతో విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయ మార్గానికి సలహాలు సూచనలు ఇస్తూ, విద్యార్థులతో కొంత సమయం గడిపి, మిఠాయిలను పంచారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ భాష్యం ప్రిన్సిపల్ ఎన్.వెంకటఅప్పారావు, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ,ఉపాధ్యాయ –ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** పదోతం గతి పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం ఎగరవే శారు. మండలంలోని ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి 600 మార్కులకు గాను 590 మార్కులు ,సహాయమాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ముక్కు జాహ్నవి 590 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని 588 మార్కులతో ద్వితీయ స్థానం,ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యేరు స్కూలు విద్యార్థిని యర్రంశెట్టి సాయి ప్రవని 587 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచారు.ముదినేపల్లి జడ్పీ స్కూల్లో 59శాతం, పెదపాలపర్రు 67శాతం,గురజ 70శాతం,అల్లూరు 41శాతం ,చిగురుకోట 60శాతం, వడాలి 67 శాతం ,ప్రైవేటు పాఠశాలల్లో ఇండోసాక్సన్ 88శాతం,సహాయమాత 98శాతం, ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యేరు 93శాతం , లిటిల్ ఫ్లవర్ స్కూలు 99 శాతం,ఎ లిటిల్ ఫ్లవర్ ద లీడర్ పెనుమల్లి బ్రాంచ్ 97శాతం , గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ,ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ నరేష్ కుమార్ తెలిపారు.

## ప్రముఖ కవి, కార్టూనిస్ట్ డా.రంగరాజుకు సత్కారం

**ఉండి,మేజర్‌న్యూస్ :** ప్రముఖ కవి, కార్టూనిస్ట్, రచయిత డాక్టర్ గాదిరాజు రంగరాజును బుధవారం భీమవరం లో సర్ సివి రామన్ పాఠశాలలో సత్కరించారు. శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ పుస్తక దినోత్సవం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా రంగరాజును సన్మానించారు. చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధిలో కవులు,రచయితల పాత్ర చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి ప్రకాష్, సరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యూటన్, శర్మ, సత్యనారాయణ రాజు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో ఇండోసాక్సన్ విద్యార్థుల ప్రతిభ





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ముదినేపల్లికి చెందిన ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చారు. ఈ పాఠశాలకు చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి 600 కి 590 మార్కులతో మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఇదే పాఠశాలకు చెందిన ఉద్రగుంట కీర్తి 579 మార్కులు సాధించి రెండవ స్థానం , బొర్రా ఆనంద్ 573 మార్కులతో పాఠశాలలో మూడవ స్థానం సాధించాడు.ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మట్టతిల్ జార్జ్ , ప్రిన్సిపాల్ మట్టతిల్ సాలీజార్జ్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

## పలు వార్డులలో పర్యటించిన కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తేచర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య హెచ్చరించారు. బుధవారం పట్టణలో పలు వార్డులలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగామాట్లాడుతూ వార్డుల్లో శానిటేషన్ పనులు, బ్లీచింగ్ మంచినీటి సౌకర్యం వంటివి సక్రమంగా అందేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పనులన్నీ నాణ్యత ప్రమాణాలు ననుసరించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.రవిచంద్ర. ఏఈ.దుర్గా కిషోర్. సానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**– లో వోల్టేజీ సమస్య తీర్చిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పట్టణ నాలుగో వార్డ్ జర్నలిస్ట్ కాలనీలో మంత్రి రామానాయుడు మంజూరు చేసిన 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. దీర్ఘకాలికంగా ఈ ప్రాంత ఇళ్ల వాసులు విద్యుత్ బాధలు అనుభవిస్తున్నారు. ప్రధానంగాలో వోల్టేజ్ సమస్య వేధిస్తుంది.తమసమస్యను తీర్చమని గతప్రభుత్వంలో నాయకులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యను మంత్రి రామానాయుడు దృష్టికి కాలనీ వాసులు తీసుకువెళ్లారు. ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. దీంతో ఈకాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తంచేస్తూమంత్రి రామా నాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. టిడిపి వార్డు అధ్యక్షుడు ధనాన్ని శ్రీరామమూర్తి, విన్నకోట వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యుత్ పాలకొల్లు ఏడీఈ రామకృష్ణ, ఏఈ సబ్జీ, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, కర్నెన గౌరు నాయుడు, జగురోతు రాంబాబు,బోనం చినబాబు,తుల రామలింగేశ్వర రావు, ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, కామిశెట్టి జయరాం, దేవ గానుగుల వరలక్ష్మి, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, కొమ్ముల మురళీకృష్ణ, మానాపురం సత్యనారాయణ,గణేష్న రవి, యడ్ల శ్రీరామమూర్తి, యడ్ల మురళీకృష్ణ,మై గాపుల శ్రీనివాసరావు, కోరుకొండ సుబ్బారావు, అంగర దేవా, చందాని లక్ష్మీనారాయణ, బి.మల్లికార్జున్ రెడ్డి, ఎన్ అప్పలస్వామి, బిరుదుకోట శేఖర్, వల్లభు శ్రీనివాస్ ,కొల్లు పవన్, సరిదే శివ, సరిదే మాధవి, పొట్నూరి శ్రీనివాస్, ధనాన్ని సూర్య ప్రకాష్ చిన్నిమిల్లి గణపతి ,శిడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పతాకాన్ని అవనతం చేసిన జనసైనికులు




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ పతాకాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆదేశాల మేరకు భీమడోలుకి చెందిన జనసైనికులు జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేశారు. గ్రామంలో గల జనసేన పార్టీ స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని సగం వరకు అవనతం చేసి నివాళులు సమర్పించారు. పోయిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడంతో పాటు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎన్. గుణ,టి రామ్మూర్తి,ఎన్ అజయ్ పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు మంచినీరు అందించే గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లీకేజీ అరికట్టే పనులు 3వ రోజు బుధవారం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.ఇసుక బస్తాలతో నిర్మిస్తున్న క్రాస్ బండ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎంఆర్ పెదబాబు క్రాస్‌బండ్ పనులు పర్యవేక్షించారు. మంగళవారం ఉదయానికి నీరు లీకేజీ ఉధృతి తగ్గించినప్పటికీ.మూడు అంగుళాల నీరు లీకేజీ అవుతుంది. బుధవారం ఉదయానికి చాలా వరకు ఆగింది.అయితే పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సి మరియన్న చెప్పిన విధంగా క్రాస్ బండ్ పనులు పూర్తిచేసి.నున్నటి గ్రావెల్ ఫిల్ చేసినట్లయితే పూర్తిగా ప్రాబ్లం సాల్వ్ అయినట్లు అని పబ్లిక్ హెల్త్ డీఈలు కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబుకు వివరించారు.

## పది ఫలితాల్లో సత్తా చూపిన శ్రీ చైతన్య విద్యార్థులు



**తణుకు,మేజర్ న్యూస్ :** పది పరీక్ష ఫలితాల్లో తణుకు శ్రీ చైతన్యకు చెందిన విద్యార్థులు అపూర్వ విజయాన్ని సాధించింది. నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు హాజరైన 136 మంది విద్యార్థులలో 95 మంది విద్యార్థిని విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. గుడిమెట్ల సిద్ధార్థ రెడ్డి 594 మార్కులతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించాడు. వడ్డీ కీర్తన, సంజన, రవీనా, ఫణి దుర్గలు 592 మార్కులతో ప్రతిభ కనబరిచారు. పదిమంది 490 కన్నా ఎక్కువ మార్కులు సాధించారు. 45 మంది విద్యార్థులు విద్యార్థులు 550 మార్కుల కన్నా ఎక్కువ మార్కులు సాధించారు. వీరందరినీ ఏజీఎం పార్థసారథి, కోఆర్డినేటర్ రామారావు, అభినందనలు తెలిపారు. 594 మార్కులు వచ్చిన సిద్ధార్థ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకులసురేఖ,దీన్ శ్రీనివాసరావు, ఏవో రామాంజనేయులు, టెన్త్ ఇంచార్జ్ ప్రసాద్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. అది మంచి విజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సురేఖ సత్కరించారు. ఇంతటి విజయం సాధించిన ప్రతి ఒక్కరుని సురేఖ కొనియాడారు.

# వేసవి సెలవులను సద్వినియోగపరుచుకోవాలి




**భీమడోలు,మేజర్‌న్యూస్:**విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగ పరుచుకోవాలని, ఆరోగ్య పరిరక్షణతో పాటు, ఉన్నత భవిష్యత్తు కోసం కుటుంబ సభ్యుల సహకారంతో తగు ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని భీమడోలు విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర కుమార్ కోరారు. సూరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జె.ఎం.పురం(పాతూరు)లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవముతో పాటు, పాఠశాలను వీడుతున్న విద్యార్థులకు వీడ్కోలుసభను నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు మండే సుధాకర్ సహకరించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు పాల్గొనగా, కార్యక్రమానికి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ షీమ అధ్యక్షత వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇదే క్రమంలో మండల విద్యాధికారులు మాట్లాడుతూ, పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు పూర్తయిన వారిని ఒకటవ తరగతి లో చేర్చుకోవడం, 5వ తరగతి పుట్టిన విద్యార్థులను తమ గ్రామానికి సమీపంలో గల భీమడోలు హైస్కూల్లో చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు.

## 10 ఫలితాల్లో శ్రీ సంఘమిత్ర స్కూల్ ప్రభంజనం

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** 10 ఫలితాల్లో వెలగలేరులోని శ్రీ సంఘమిత్ర స్కూల్ 579 మార్కులతో విజయకేతనం ఎగురవేసింది.15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 11 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించి సత్తా చాటుకుంది దొంగా భార్గవి మరియు చిర్ల శ్రీ జననీ 579 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో ,మాడుగుల హేమ దుర్గా హితైషిని 567 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో,సత్తి లక్ష్మి లలిత 550 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. 541,540,534,534,533,530,507 మార్కులతో విజయ ఢంకా మోగించింది. తెలుగులో 100కి 100,హిందీ లో 99 ,ఇంగ్లీష్‌లో 97 ,గణితం లో 99 ,సైన్స్‌లో98,సోషల్ లో 98 రావడం విశేషం ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులను స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ కట్టా సతీష్ కుమార్ వర్మ,సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కట్టా కాత్యాయని వర్మ అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు 5000 చొప్పున పారితోషికం ఇవ్వడం జరిగింది.ప్రిన్సిపాల్ తంగిరాల హనుమ సుందరాచార్యులు, వైస్ ప్రిన్సిపల్ కోనాల రోజామణి మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.ఇంతగా సహకరించిన విద్యార్థుల తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొంతేరు గ్రామంలో ఉపాధి హామీ పనులు పునః ప్రారంభం



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను కూటమి నాయకులు పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభను అధికారులు నిర్వహించారు.ఈ సభలో పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు పేదల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపేలా ఉపాధి హామీ పనులకు మంజూరు తీసుకువచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉపాధి హామీ పనుల కింద రూపాయి పని లేదన్నారు. ఈ గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద నిధులు వచ్చే అవకాశం లేకపోయినా ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను స్వయంగా కలిసి అతి కష్టం మీద నిధులుమంత్రి తీసుకువచ్చారని అందుకు గ్రామస్తులంతా మంత్రి రామానాయుడుకు రుణపడి ఉండాలని నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో టిడిపి యలమంచిలి కార్యదర్శి మామిడి శెట్టి పెద్దిరాజు టిడిపి నాయ కులు రుద్రరాజు సత్యనారాయణ రాజు(వైజాగ్‌రాజు) బిజేపి నాయకులు ఉన్నమట్ల కబర్థి, ఉన్న పవన్ కుమార్, ఎంపీడీఓ ప్రేమాన్విత, పంచాయితీ కార్యదర్శి మాదాసి హరిప్రసాద్, టి. డి.పి.నాయకులు మాత రత్నరాజు,బొప్పమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబర్ మన్నారు స్వామి దేవస్థానంలో లీలా విభూతి ఉత్సవం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రామానుజాచార్యులు తిరు నక్షత్ర ఉత్సవాలు శ్రీ ఆదికేశవ ఎంబర మన్నారు స్వామివారి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామానుజులు వారి తిరుమంజనం, పల్లకిలో అగ్రహారం ఉత్స వం, లీలా విభూతి ఉత్సవం జరిగినవి. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఈ ఉత్సవాలకి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వా హణాధికారి ఆర్‌వివి ఎస్ రామచంద్ర కుమార్.స్థానాచార్యులు వి.వెంకట చార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన్ రామాచార్యులు.అర్చకులు, సిబ్బంది టీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సంక్షేమం - అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నూటికి నూరుశాతం వినియోగించాలి
- గత ప్రభుత్వంలో రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తాం
- ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక యస్.సి కార్పొరేషన్ కార్యాలయంలో ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఒక రూపాయి ఖర్చు చేయలేదని ఉన్న నిధులు పక్కదారి పట్టించారని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో నూటికినూరుశాతం వినియోగించి,మాదిగల సంక్షేమానికి కృషి చేసి వారిజీవితాలలో వెలుగులు నింపటమే నా ప్రధమ కర్తవ్యం అని ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. దళితులకు నేను మేనమామను,నా ఎస్సీలు,నా ఎస్టీలు,నా బీసీలు అంటూ గత ప్రభుత్వ నేత దళితులను మోసం చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాదిగల అభివృద్ధికి నూరుశాతం కట్టుబడి ఉందని వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో కృషి చేస్తామని చెప్పారు.డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా దశాబ్దాల కాలం నుంచి ఎస్సీలు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,స్వయం ఉపాధి,ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు,అంబేద్కర్ విదేశీ విద్య వంటి 28 పథకాలను రద్దుచేసి,ఎస్సీ అభివృద్ధి సంక్షేమానికి తూట్లు పొడిచారన్నారు.

గత ప్రభుత్వం ఎస్సీలకు రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్టు స్పష్టం చేశారు. 17 మెడికల్ కాలేజీల ద్వారా దళిత బిడ్డలకు దక్కాల్సిన 544 మెడికల్ సీట్లను కూడా అమ్ముకుని దళితులను డాక్టర్లు కాకుండా గత ప్రభుత్వ అధినేత అడ్డుపడ్డారన్నారు. ఏ,బి,సి,డి వర్గీకరణ చేసి ఎన్నో ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. ఉభయ జిల్లాలకు తొలివిడతగా 1740 యూనిట్లకుగాను రూ.58.60 కోట్లు మంజూరు అయ్యాయని,ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని పారదర్శంగా మంజూరు చేయటం జరుగుతుందని దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ సొసైటీ కార్యనిర్వాహక సంచాలకులు యం.ముక్కంటి,నాయకులు పొలిమేర హరికృష్ణ, మార్లపూడి పాల్ రాజు,బయ్యారపు రాజేశ్వర రావు, కొమ్ముల రాజేష్,జుంజి మోజెస్, శ్రీరామరమేష్, మహిళా నాయకులు, జిల్లా ఎస్సీ సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య విద్యార్థులను అభినందించిన ఆర్డీఓ దాసి రాజు

**నర్సాపురం, మేజర్న్యూస్ :** ఎస్ ఎస్ సి 2025 ఫలితాలలో పతిభ చూపి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ సూర్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులను ఆర్డీవో దాసిరాజుఅభినందించారు.600 మార్కులకు,500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 17మంది, వారిలో ద్వార అమృత మణి 593, అందే ప్రసన్న 588, పులపర్తి హిమహాసిని 587, పొన్నపల్లి హితేష్ కుమార్ 575, జనపరెడ్డి లిఖిత ఆదిత్య 574,రావూరి నిఖిల హరిప్రియ 569 , కడలి సిరి చంద్రిక 569, మండెల లోహిత మహాలక్ష్మి 567, బోణం గణేష్ శశి వరుణ్ 561, కారుమూరి రంగప్రియ 560, చింతా హంసిని 552, చింతా గిరీష్ సత్య 546, అందే భవ్య మనుశ్రీ 544,చామకూరి మంజుశ్రీ 543,వడ్డీ లీలా సుబ్రహ్మణ్యం 531, మాంద్రు సేతు 514, గన్నాబత్తుల తనుశ్రీ 508 మార్కులతోపాటు పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించారు.ఫలితాలు విడుదల సందర్భంగా మంగళవారం విద్యాసంస్థల్లో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనఆర్డీవో దాసి రాజు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని,ఈ ఎస్ఎస్సి 2025 ఫలితాలతో ఆ విషయం మరోసారి రుజువైందన్నారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాదించటం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సైతంర్యాంకులు సాధిస్తున్న శ్రీ సూర్య విద్యా సంస్థల



యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల చైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, కళాశాల అకడమిక్ అడ్వైసర్ బి. రామచంద్ర రెడ్డి విద్యార్థినీ విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఘంటసాల హేమవల్లి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.సతీష్, ఏఓ పి.శ్రీనివాస్, ఇంచార్జ్ డి.శ్రీకళ, ఉపాధ్యాయులు కె.నాగ శ్రీనివాస్,ఎమ్.రాజేష్, టి.కృష్ణగుప్తా, సిహెచ్. కరుణ కుమార్,ఎమ్.శ్రీని వాస్, హారిక,లక్ష్మి,మేరీకుమారి, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మరో 10వేల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం : జేసి ధాత్రి రెడ్డి



**భీమడోలు,మేజర్న్యూస్ :** మండల పరిధిలో ధాన్యం సేకరణ నిర్ణీత టార్గెట్ పూర్తయిన నేపథ్యంలో మరొక పదివేల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించి,ఆ మేరకు అవసరమైన చర్యలను చేపట్టి పూర్తి చేశామని సంయుక్త కలెక్టర్ ధాత్రి రెడ్డి తెలిపారు. గుండుగొలను గ్రామంలో ధాన్యం సేకరణకు ప్రత్యేకించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు, అందుబాటులో ఉన్న గోనెసంచుల నిల్వలు ఇతర అంశాలను పరిశీలించారు. ఇదే క్రమంలో అప్పుడే ధాన్యం సేకరణ కేంద్రంకు చేరిన గోనె సంచుల నాణ్యతను పరిశీలించారు. రైతులతో మమేకమయ్యారు. వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉషారాణి మండలానికి తొలుత కేటాయించిన 32,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కార్యక్రమం పూర్తయిందని, రైతుల ఖాతాలకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సొమ్ములు జమవుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సంయుక్త కలెక్టర్ రైతుల నుంచి నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలుకు ఏ విధమైన ఇబ్బందులు ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ హబీబ్ భాష, సహాయ సంచాలకులు పియుఆర్ కుమారి,తహసిల్దార్ రమాదేవి, కూటమి నాయకులు సిరి బత్తిన కొండబాబు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంపీ మహేష్ అభినందనలు



**ఏలూరు,మేజర్న్యూస్:** పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంపీ పుట్టా మహేష్కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణులు కాలేకపో యిన విద్యార్థులు నిరాశ చెందవద్దని, జీవితం రెండవ అవకాశం ఇస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మనోధైర్యం కల్పించారు. మే19 నుండి 28వరకు జరిగే సప్లిమెంటరీ పరీక్షల్లో విజయం సాధించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.ఈసంవత్సరం మొత్తం6, 14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణత శాతం 81.14శాతం రావడం వెనుక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యల ఫలితం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మొత్తం 1,680 పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించడం సంతోషం కలిగించిందని ఎంపీ పేర్కొన్నారు. జిల్లాలో 77.24 శాతంఫలితాలు సాధించడా నికి కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు.

## ఉగ్ర దాడి పిరికి పందల చర్య

- మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ నేత నోబుల్ డిమాండ్



**కైకలూరు, మేజర్ న్యూస్,** పహల్గామ్ ఉగ్రవాదం దాడి అత్యంత హేయమైన చర్య అని కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డునోబుల్ అన్నారు.ఆయన మాట్లాడుతూ అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య. మానవత్వానికి మచ్చ అని, టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య. ఈ దాడిలో 28 మంది చనిపోవడం, మరి కొంతమందికి గాయాలు అవ్వటం తీవ్రంగా కలిసి వేసిందని,ఉగ్రవాదులు అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యను ఆయన తీవ్రంగా ఖండిం చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్ళు ఉండటం అత్యంత బాధాకరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడాలని కోరారు.

## పాఠశాలను పరిశీలించిన ఉప విద్యాశాఖ అధికారి



**నూజివీడు, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సేవియా బుధవారం సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి.రాధికా రాణి పాఠశాలకు చెందిన రికార్డులను పరిశీలించారు.ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అందరూ ప్రమోషన్ లిస్టలు రెడీగాఉంచు కోవాలని ఉప విద్యా శాఖ అధికారి సేవియా తెలి పారు. హాజరుపట్టి పరిశీలించారు. మొత్తం విద్యార్థినీ విద్యార్థులు ఎంత మంది తెలుసుకొని, ఎడ్మిషన్స్ ఎక్కువగా పెంచాలని ఉపాధ్యా యునీ ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరము పోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వంట ఏజన్సీ వారితో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని,రుచి కరంగా వండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి రాధికా రాణి, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి మరణిస్తే ఆ కుటుంబానికి అంతా ఇబ్బందులు

**– జిల్లాలో మాత,శిశు మరణాలు జరగకుండా చూడాలి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాతృ, శిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులు బాధిత కుటుంబాలసమక్షంలో వైద్య సిబ్బందితో బుధవారం సమీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్రకీలకమైనదని,తల్లి చనిపోతే పిల్లలు, కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుచున్నదన్న విషయాన్ని ప్రసూతి వైద్యులు నిరంతరం గుర్తించుకోవాల్సిన విషయం అన్నారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతిబిడ్డ ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వైద్యుల కృషి ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం తల్లి, పిల్లల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదని,తల్లి గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డ పెరిగి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు పౌష్టిక ఆహారాన్ని, అనారోగ్యంగా ఉన్నవారికి ఖరీదైన మందులను ఉచితంగా అందజేస్తున్నదన్నారు. నేను జిల్లా కలెక్టర్ గా చార్జి తీసుకున్ననాటి నుండి ప్రతినెల వైద్య, ఆరోగ్య ,స్త్రీ, శిశు సంక్షేమ శాఖలను సమీక్షిస్తున్న, క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తూనే ఉన్నా మాతా, శిశు మరణాలు కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని గట్టిగా ప్రశ్నించారు. ప్రతి తల్లి,ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవ డానికే ప్రభుత్వం ఇంతమంది సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. గర్భం దాల్చిన నాటి నుండే అవసరమైన పరీక్షల నిర్వహించి, సూచనలు సలహాలను అందజేయడం, పౌష్టికాహారాన్ని తీసుకునేలా చూడడం మీ బాధ్యత కాదా అని గట్టిగా గద్దించారు. విద్య, వైద్యం, అవగాహనలో చైతన్యం కలిగిన జిల్లా మనదని, ఇక్కడే మాతృ, శిశు మరణాలు ఉంటే ఎలా అని ప్రశ్నించారు. 2024 – 25 సంవత్సరంలో జిల్లాలో మొత్తం ఎనిమిది మాతృమరణాలు,88శిశు మరణాలు సంభవిం చాయి. 2024 – 25 నాల్గవ క్వార్టర్‌లో ఐదు మాతృ మరణాలు, రెండు శిశు మరణాలపై క్షుణ్ణంగా సమీక్షించడం జరిగింది. ఒకటి, రెండు కేసుల్లో వైద్యం అందించే క్రమంలో కొంత నిర్లిప్తత కానవస్తుందన్నారు. మాతృ మరణాలను సమీక్షిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ ఉద్వేగానికి గురయ్యారు. ఇటువంటి సంఘటనలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు వైద్యం అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఆచంట సుజాతమరణించిన కేసుకు సంబంధించి ప్రభుత్వ వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ కు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. షేక్ సోహైల్ బాలుడుమరణించిన కేసులో ఫిట్స్ వస్తున్న ప్పుడు మరింత జాగ్రత్తగావైద్యంచేయవలసిన పరిస్థితి కానవచ్చినదని,ఈ కేసులో వారి కుటుంబ సభ్యుల్ని కూడా పిలిపించాలని,బాలుని మరణానికి దారి తీసిన పరిణామాలపై తదుపరి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ జి.గీతా బాయి,కమిటీ సభ్యులు ఐసీడీఎస్ పిడి బి.సుజాత రాణి,పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రాంతంలో కొత్త అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ఆదివాసీ ప్రాంతంలో అందరికీ అందు బాటులో ఉండేవిధంగా కొత్త అంబులెన్స్ ప్రారంభించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , శాసన సభ్యులు చిర్రి బాల రాజు ఐటిడిఎ కె.ఆర్.పురంలో బుధవారం మంత్రి పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఐటిడిఎ పిఒ రాములు నాయక్ డిఎం అండ్ హెచ్ఓ సురేష్ ఆధ్వర్యంలో కొత్తగా ఆరోగ్య సేవల కోరకు కొనుగోలు చేసిన అంబులెన్స్‌ను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బుగ్గం శ్రీనివాస్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు ,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడిగోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జిల్లా కార్యదర్శి గెడ్డమనుగు రవి కుమార్,గోపాలాపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు ,చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, నియోజకవర్గం 7 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం,బీజేపీ మండల అధ్యక్షులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడికి ఎమ్మెల్యే బడేటి చంటి ఖండన



ఏలూరు,మేజర్ న్యూస్ : శాంతికాముక దేశమైన భారత్‌లో తీవ్ర అలజడిరేపిన జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనను ఎమ్మెల్యే బడేటి చంటి తీవ్రంగా ఖండించారు. కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్ నాగ్‌లలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూలు చేసిన దాడిన ఆయన హేయమైన చర్యగా అభివర్ణించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే బడేటి చంటి ఘటనలో అశువులుబాసిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయాలపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇది భారత్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే పిరికిపంద చర్యగా పేర్కొన్న ఎమ్మెల్యే చంటి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా చర్యలను మరింత విస్తృతం చేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టడం ప్రజల్లో భరోసా నింపే అంశమని పేర్కొన్నారు.

# ఢిల్లీలో పాస్టర్ పగడాల ప్రవీణ్‌కి శ్రద్ధాంజలి ఘటించిన పాస్టర్లు

**– 3న ఢిల్లీ జంతర్ మంతర్లో ధర్నాకు పిలుపు**



**న్యూఢిల్లీ / ఏలూరు, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో ఏపీ భవన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాద రావు, ఢిల్లీ తెలుగు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి బుధవారం శ్రద్ధాంజలి ఘటించారు. పగడాల ప్రవీణ్ మృతిపై, పోస్టుమార్టం రిపోర్ట్ పై అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని తేటతెల్లం చేసి ప్రజలకు తెలిపే బాధ్యత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి,ప్రభుత్వానికి ఉందని పెరికె వరప్రసాదరావు పేర్కొన్నారు. భారతదేశంలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని ,క్రైస్తవ ఆస్తులు కాపాడాలని,దళిత క్రైస్తవులను,దళిత ముస్లింలను ఎస్సీలుగా గుర్తించాలని, 1956లో సిక్కు మతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా ఇచ్చారని ఈ సందర్భంగా వివరించారు.1990లో బౌద్ధమతం తీసుకున్న దళితులకు డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గౌరవార్థం ఎస్సీ హోదా కల్పించారని అదేవిధం గా క్రైస్తవ మతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించి రాయితీలు ఇవ్వాలని కోరారు. దళిత క్రైస్తవులకు దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించే రంగనాథ్ మిశ్రా కమిషన్ తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశంలో మే 3వ తారీఖున శనివారం న్యూఢిల్లీ లోని జంతర్మంతర్లో పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ భాస్కరరావు, రవికుమార్,బిజీ రావు,అరుణ కుమార్,ఎం కొండయ్య, జోయల్,ఎలీషా శామ్యూల్, శ్రీనివాస్ పాల్గొని ప్రవీణ్ పగడాల మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు.

## కోడి వ్యర్థాలు,వాహనం స్వాధీనం

**– ఒకరి పై కేసు నమోదు**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** కురెళ్ళగూడెం వే బ్రిడ్జి వద్ద చేపల చెరువుకు మేతగా తరలిస్తున్న కోడి వ్యర్థాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, రవాణా చేస్తున్న వాహనాన్ని చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు. భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు, తోకలపల్లికి చెందిన ఒక వ్యక్తి సుమారు 1.50 టన్నుల కోడి వ్యర్థాలను కురెళ్ళగూడెం గ్రామంలోని చేపల చెరువుకు మోటార్ వాహ నంలో తరలిస్తున్నట్టు సమాచారం అందింది. ఈ మేరకు బుధ వారం సాయంత్రం దాడులు చేసిన భీమడోలు పోలీసులు వే బ్రిడ్జి వద్ద వద్ద కోడి వ్యర్థాలను చేపల మేతగా తరలిస్తున్న వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. స్థానిక మత్స్యశాఖ, రెవెన్యూ అధికారుల సహాయంతో వాటిని గొయ్యి తీసి పూడ్చారు. వాహన యజమాని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేశారు.

## యేసు కృపా సువార్త సభలు ప్రారంభం





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** చించినాడ జాతీయ రహదారి ప్రక్కన కొప్పా డి శ్రీనివాసరావు సునీత దంపతుల స్థలంలో మూడు రోజులపాటు జరుగనున్న ఉజ్జీవ సభలను బుధవారం సాయంత్రం బ్రదర్ జి. ఆర్ స్టాన్లీ ప్రారంభించారు. ఉజ్జీవ ప్రసంగీకులు బ్రదర్ పా స్టర్ జయరాజు (తాడేపల్లిగూడెం) ఆయన తన సాక్ష్యంను తెలిపి పరిశుద్ధ గ్రంథంలోని వాక్యాలను భక్తులకు వివరించారు. యేసు కృపా సువార్త సంఘం. సంగీత బృందం క్రైస్తవ భక్తి గీతాలను ఆలా పించారు. పాలకొల్లు సన్నీ ఆర్కెస్ట్రా బృందం సంగీతమందించారు.ఈ కార్యక్రమంలో యేసుకృపా సువార్త సంఘ అధ్యక్షులు బ్రదర్ విప్పర్తి రామారావు, విప్పర్తి వారిపేట సంఘ కాపరి.కలిగితి ఫౌల్ రాజు,గుబ్బల మధు,అరుంధతీ పేట సంఘ. కాపరి చొప్పల వీర కుమార్, సువార్తీకుడు బ్రదర్ విప్పర్తి కన్నం దాసు ,వై. వీ. లంక పోలవరం,కళగంపూడి, కాజ(తూర్పు) అంబాల చెరువుగట్టు, పెనుమాదం, అడవిపాలెం తదితర గ్రా మాల ఆలయాలనుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచి ఫలితాలను సాధించిన కలిదిండి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు





**కైకలూరు/కలిదిండి, మేజర్‌న్యూస్:** ఎస్.ఎస్.సి 2025 ఫలితాల లో కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రభంజ నం. ఈ సంవత్సరం కూడా కలిదిండి మండలం ప్రైవేట్ స్కూల్స్ లో ఫస్ట్ మరియు సెకండ్ ర్యాంకులు కైవసం చేసుకొంది. ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ జి. రేష్మిక 574 మార్కులతో కట్టా వాసు 571 మార్కులతో కలిదిండి మండల ప్రథమ,ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని విజయకేతనం ఎగురవేసినారు. 100శాతం పాస్ రిజల్ట్స్ తో మరొకసారి సత్తా చాటిన హై స్కూల్ మొత్తం 37 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 15 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ వెంకట రామారావు, మీనా సరస్వతి,స్కూల్ కరస్పాం డెంట్ కోన కేశవరావు,ప్రిన్సిపల్ కొండేటి జయ పాండురంగారావు, స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ జాస్తి శైలజ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా హై స్కూల్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బసటగా నిలుస్తుంది అని కొనియాడారు.

# పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు

**– త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి : శాసనసభ్యులు 'పులపర్తి'**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ ,మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాత బస్టాండ్ పనులను బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా 1962లో ఏర్పాటుచేసిన పాత బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే దూర ప్రాంతాల బస్సులు అన్నీ కూడా పాత బస్టాండ్ కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాత బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సిహెచ్ రామ్ బద్రిరాజు రూ.30 లక్షలు ఖర్చు చేసే నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్,మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన పాత బస్టాండ్ ను మళ్ళీ పునర్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన దాతలు సిహెచ్. రామ్ భద్రరాజు అభినందనీయం అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ను జూన్ 28 నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా పెట్టుకుని పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు ఫణి కుమార్ వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, టిడిపి నాయకులు కె.నాగేశ్వరరావు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో తిరుమల విద్యార్థుల 100శాతం విజయం




**భీమవరం,మేజర్ న్యూస్ :** 2025 సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో భీమవరం తిరుమల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయాన్ని నమోదు చేశారు. బుధవారం విడుదలైన ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థుల మెరుగైన ప్రతిభ పట్ల పాఠశాల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ ఫలితాల్లో వై.లాస్య శ్రీ సాయి 597 మార్కులతో ప్రథమ స్థానాన్ని అందుకోగా, ఎ. జె. లక్ష్మీ దివ్య 595, బి.ఎస్. జెనీథ 594 మార్కులతో ఉత్తమ ర్యాంకులు సాధించారు. అతి ఎక్కువగా 590కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 14 కాగా, 585కు పైగా సాధించినవారు 44,580 పైగా 84 మంది, 570కి పైగా 170 మంది ఉన్నారు.మొత్తం 596 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా,అందరూ ఉత్తీర్ణులయ్యారు. అందులో 81.50 శాతం మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ ఘన విజయానికి కారకులైన అధ్యాపక సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పాఠశాల డైరెక్టర్లు ఎస్. సాయిరాజు, పి.శ్రీనివాసవర్మ, జి.సతీష్‌బాబు అభినందనలు తెలియజేశారు.


# పత్రికా కార్యాలయాలపై దాడిని ఖండించిన సిపిఎం

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరులో సాక్షి పత్రికా కార్యాలయంపై జరిగిన దాడిని సిపిఎం ఏలూరు జిల్లాకమిటీ తీవ్రంగా ఖండించింది. ఈఘటనపై పోలీసు ఉన్నతాధికారులు తగిన విచారణ జరిపి,నిజానిజాలను వెలికితీసి,అందుకు కారణమైనవారిని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

దెందులూరు ఎం.ఎల్.ఎ.చింతమనేని ప్రభాకర్ మంగళవారం ఏలూరులోని ఎన్.ఆర్.పేటలోగల సాక్షి పత్రికాకార్యాలయం వద్ద అందోళన చేసినట్లు, ఆసందర్భంగా వచ్చిన అనుచరవర్గంలో కొంతమంది పత్రికా కార్యాలయంలోకి దూసుకువెళ్ళి, కంప్యూటర్లు ధ్వంసం చేసినట్లు వార్తలు వచ్చాయని ఆయన ఈ సందర్భంగా తెలియచేశారు.

ఈవార్తలపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, వార్తల్లో నిజానిజాలను వెలికితీయాలని, అందుకు కారణమైన వారిని, దాడికి పాల్పడివారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు ఒకవేళ ఎవరిపైనైనా కొన్నిపత్రికలు అవాస్తవాలు ప్రచురించిన ట్లుయితే వాటిని ఖండించేందుకు అనేక మార్గాలున్నా యని,చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు దిగడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. సమస్య ఏదైనా ఉంటే చట్ట ప్రకారం వెళ్ళాలని రవి పేర్కొన్నారు.

# ఉప్పుటేరు వంతెన వద్ద ఆధునిక అవుట్ పోస్ట్ ప్రారంభించిన జిల్లా ఎస్పి






**కైకలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా సరిహద్దు వద్ద ఉప్పుటేరు వంతెన వద్ద పెన్నమ చిరంజీవి రాజు కుమారుడు రాజు గోపాల్ రాజు సౌజన్యంతో ఆధునిక అవుట్ పోస్టను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. ఏలూరు జిల్లా సరిహద్దులోని పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతమైన ఉప్పుటేరు వంతెన వద్ద ఉన్న అవుట్‌పోస్టను ఆధునికీకరించి, సీసీటీవీ పరికరాలను నెలకొల్పారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ సందర్శించి అక్కడ విధి నిర్వహణ చేస్తున్న సిబ్బందికి స్పష్టమైన సూచనలు,సలహాలు ఇచ్చారు. సరిహద్దు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడం, మత్తు పదార్థాలు, సారాయి ఇతర అక్రమ రవాణా లాంటి నేరాలను అదుపులో ఉంచడం,రహదారి ప్రమాదాలను నివారించడంవంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కైకలూరు రూరల్ సీఐ వి.రవికుమార్,ఎస్ఐ రాంబాబు, సంబంధిత సిబ్బంది వంతెన వద్ద ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు కావలసిన చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కొల్లేటికోట పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రధాన మార్గమైన వంతెనపై ఇటీవల ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాల ముప్పు తగ్గింది. కైకలూరు రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా,సిబ్బంది ఉత్తమ విధి నిర్వహణతో ఆకట్టుకున్నారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ సిబ్బంది నిబద్ధత, క్రమశిక్షణ,ప్రజల పట్ల ప్రవర్తన ప్రశంసనీయంగా ఉంది అని సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

# ఉగ్రవాద దాడికి మూడు రోజులపాటు సంతాప దినాలు

**– ఏలూరు జనసేన పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 28 మంది అమాయక హిందువులకు అశృనివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని తెలిపారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు.

### ఉగ్రవాదుల దాడిని ఖండించిన తెలుగు యువత నేత

**పెనుగొండ,మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పెనుగొండ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మండా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్మీ దుస్తులతో వచ్చి పర్యాటకులపై దాడి చేసి హత్య చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఉగ్రవాదుల దాడులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# పులపర్రు గ్రామంలో ప్రజలతో జిల్లా ఎస్పి ముఖాముఖి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ బుధవారం మండవల్లి మండలంలోని పులపర్రు గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామస్థులు తమ చిన్న చిన్న సమస్యలను కూడా పోలీసులతో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న సమస్యలు పెద్దవి కాకుండా ముందే పరిష్కరించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.గ్రామాల్లోని ప్రజలందరూ పరస్పర సహకారంతో జీవనోపాధిని కొనసాగించాలని, అందుకు పోలీసు సిబ్బంది పూర్తి తోడ్పాటు అందిస్తుందని ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారని, ఆలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజలకు పోలీసు సిబ్బంది పూర్తి భరోసాను కల్పిస్తారని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ హామీ ఇచ్చారు.

# రబీ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు భాగస్వామ్యం కావాలి






– రైతాంగం కోసం పెద్దమనస్సుతో రైస్ మిల్లర్లు పనిచేయాలి
– వివిధ జిల్లాల రైస్ మిల్లర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహార్

ఏలూరు,మేజర్ న్యూస్ : రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు. బుధవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్రంలోని పలు జిల్లాల రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఎగుమతి దారులతో రబీ ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకు మించి రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విషయంలో రైతులకు మంచిచేసేందుకు నిజాయితీగా పనిచేస్తామన్నారు. ఈ సమయంలో రబీ ధాన్యం కొనుగోలులో బాధ్యతగా పనిచేస్తున్న ప్రభుత్వంతో రైస్ మిల్లర్లు కూడా భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అంతిమంగా రైతాంగం కోసం పెద్దమనస్సుతో మనస్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి సహకారం అవసరమైనా అందిస్తామన్నారు. క్షేత్రస్థాయి, జిల్లాలో ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రైతులకు మేలు జరిగేలా చురుకుగా కనీస మద్దతు ధరకు ధాన్యం సేకరించాలని కోరారు.

రానున్న వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని రైతులనుంచి ధాన్యం కొనుగోలును ముమ్మరం చేయాలన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయనివిధంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ డా. మనజీర్ జీలానీ సమూన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, పౌర సరఫరాల సంస్థ డిఎం శివరామమూర్తి, డిఎస్ఓ వై.ప్రతాప్ రెడ్డి,వివిధ జిల్లాలకు చెందిన రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో 91శాతం ఉత్తీర్ణత





వేలేరుపాడు మేజర్‌న్యూస్ : పదవతరగతి 2024,25 పరీక్షల్లో విద్యార్థినీ, విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం లోని 150 మంది పది పరీక్షలు వ్రాయగా 136 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీ ప్రభుత్వఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన రంకిరెడ్డి హర్షవర్ధన్ మండల ఫస్ట్‌క్లాస్ మార్కులు(549)సెకండ్ క్లాస్ మార్కులు కర్నాటి భవన శరణ్య (544) సాధించారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# రైలు ఢీకొని యువకుడు మృతి



ఏలూరు,మేజర్ న్యూస్ : రైలు పట్టాలు దాటుతున్న యువకుడు రైలు ఢీకొని మృతి చెందిన ఘటన ఏలూరు నగరం లోని చిట్టివలస పాకాల సమీపంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతుడు స్థానిక ఆదివారపుపేటకు చెందిన ఇచ్చాపురం గౌతమ్ కుమార్ (19)గా రైల్వే పోలీసులు గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు సమాచారాన్ని గౌతమ్ తల్లిదండ్రులకు అందించారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రి లోని మార్చురీకి తరలించారు. రైల్వే ఎస్ఐ పి.సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 10వ తరగతిలో లిటిల్ స్టార్ ప్రభంజనం




కుక్కునూరు,మేజర్‌న్యూస్ : మండల లో గల ప్రైవేట్ విద్యా సంస్థ ఆయన లిటిల్ స్టార్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న మొత్తం విద్యార్థులు 31 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 30 మంది విద్యార్థులు పాస్ అయ్యారని ఒకరు మాత్రమే ఫెయిల య్యారని అందులో మండల ప్రథమ స్థానం కోరుకొండ తరుణ్ కు 543 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని రెండవ స్థానం పి అన్వేష్ 532 మార్కులు వచ్చాయని ద్వితీయ స్థానం వచ్చిందని తృతీయ స్థానం టి లిఖిత 524 మార్కులు వచ్చాయని ఆ విద్యార్థులను తల్లిదండ్రులు స్కూలు యాజమాన్య వారు అభినందించారని ఆ పాఠశాల యాజమాన్యం ఆది సత్తిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో పోప్ ఫ్రాన్సిస్‌కు ఘన నివాళులు






పెదవేగి ,మేజర్ న్యూస్: సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో 266వ ఫ్రాన్సిస్ పోప్ మరణించిన సందర్భంగా కళాశాల ఆవరణలో బుధవారం సంతాప సభను కళాశాల కరస్పాండెంట్ , సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ , ఏలూరు పీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరవు పొలిమేర మాట్లాడుతూ 154 దేశాల కేథలిక్ ప్రతినిధులు కార్డినల్స్ కొత్త పోపుని ఎన్నుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.భారత దేశ ప్రధానమంత్రి మోదీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కతోలిక పోపు మరణించిన సందర్భంగా 9 రోజులు సంతాప సభలు నిర్వహించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరు పోప్ గురించి ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి.బాల, చాన్సలర్ ఫాదర్ బాబు జార్జ్, కోశాధికారి ఫాదర్ బి రాజు,సోషల్ సర్వీస్ డైరెక్టర్ ఫాదర్ టి.ఇమ్మానియేల్ ,కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి జాకబ్,తోట అంతోని, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పోపు గారికి నివాళులర్పించారు.

# జమ్మూ కాశ్మీర్ ఘటనపై కొవ్వొత్తులతో జనసేన నిరసన




నరసాపురం, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ, జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాత్రి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సగం వరకు దించడమే కాకుండా, కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తపరచడంతోపాటు, బాధితులకు సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, ఒడుగు ఏసు, గుబ్బల మారాజు, తోట అరుణ, వలవల సావిత్రి, వాతడి రమేష్, బొమ్మిడి కృష్ణమూర్తి, రావూరి సురేష్, పోలిశెట్టి సొంబ నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.జనసేన పార్టీ ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, దేశ సమగ్రత శాంతికి అంకితభావంతో నిలుస్తుందని ఈ సందర్భంగా నేతలు తెలిపారు.

# అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 95.91శాతం ఉత్తీర్ణత



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ద్వారకా తిరుమల అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 95.91 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బెజవాడ రాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే 98 మంది విద్యార్థుల్లో 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 95.91 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పాఠశాలలో హైయెస్ట్ మార్కులు ఎం సువర్ణ 553600.92.1 సాధించగా 500 మార్కులు 18 మందికి వచ్చినట్లు ఆమె తెలిపారు.

# స్వర్ణాంధ్రలో ఐపిఆర్‌పై అవగాహన సదస్సు




నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో బుధవారం ఐపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఐఐసీ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. పేటెంట్ పి ల్లింగ్, పేటెంట్ హక్కులపై జరిగిన ఈ సదస్సులో విశాఖపట్నం కు చెందిన నోవల్ పేటెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఎస్వీఏఎస్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులకు, బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఎలా పేటెంట్ గా మార్చుకోవాలో వివరించారు.

బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాధ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్‌లు పాల్గొని మాట్లాడారు. ఐపిఆర్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. అనంతరం ముఖ్య అతిధిని యాజమాన్యం తరపున సత్కరించారు.

# గోపీనాథ పట్నంలో ఆలయాల ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ





ఉంగుటూరు,మేజర్‌న్యూస్ : ఉంగుటూరు మండలం గోపీనాథ్ పట్నంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొట్టు సత్యనారాయణ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం,భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయం ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. బుధవారం ఉదయం నుండి ప్రారంభమైన ఈ క్రతువులో కొట్టు సత్యనారాయణ అన్నదమ్ములు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మేళ తాళాలు నడుమ పండితుల వేద ఘోషల నడుమ స్వామివారిల ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవమేతంగా జరిగాయి. గోపీనాథ్ పట్నం పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఐదువేల మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఈవో ధర్మారెడ్డి, మరో ముఖ్య మాజీ అధికారి చక్రవర్తిల నేతృత్వంలో పూజా క్రతువులు వేదమంత్రాల నడుమ వైభవ వేదంగా జరిగింది. గోపూజ, హోమము సీతారామాంజనేయ ప్రసాద్ గురూజీ నేతృత్వంలో పూజాది కార్యక్రమాలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. కొట్టు సత్యనారా యణ, సౌదామిని దంపతులు, వారి సోదరులు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిసరాల ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్న జనార్దన రావు, కొట్టు తాతాజీ పలువురు నాయకులు పాల్గొన్నారు.